శ్రీ రామచంద్ర మిషన్

ECHOES ఇండియా న్యూస్‌లెటర్

# పూజ్య బాబూజీ మహరాజ్ 116 వ జయంతి వేడుకలు




లక్నో, యు.పి.
ఏప్రిల్ 29 నుండి మే 1 వ తేదీ వరకు

## తొలి ప్రకటన

పూజ్యబాబూజీ మహరాజ్ గారి జయంతి ఉత్సవ వేడుకలు ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో2015 ఏప్రిల్ 29నుండి మే 1 వరకు జరుగుతాయని గౌరవనీయులైన కమలేష్ భాయి 2015 జనవరి 12న విశ్వవ్యాప్తంగా గల అభ్యాసులకు సహజసందేశ్ ద్వారా ప్రకటించారు. పెద్ద సంఖ్యలో అందరు పాల్గొనాలని కోరారు.

## సమాయత్తత

ఉత్సవానికి లక్నో ఆతిథ్యమిస్తుందని ప్రకటించగానే ఉత్సవాలకు సవ రాయత్తమయ్యే పని మొదలైంది. 2010 లో ప్రియతమ చారీజీగారి జన్మదినోత్సవం ఇక్కడ జరిగిన ఐదేళ్ళ తరువాత ఆతిథ్యమివ్వడం గురించి ఆతృతతో ముందుగానే ఉహించారు.

ఉత్సవ కార్యనిర్వాహక వర్గం ఉత్సవ ఏర్పాట్ల, అభ్యాసుల వివరాలు నమోదు చేయడం వంటి వివరాలు గురించిన సందేశాలు పంపడం, వే డుకల నిర్వహణలోని అన్ని అంశాలను చూసుకోవడానికి స్వయంసేవ కుల జట్లను ఏర్పాటు చేయడం మొదలుపెట్టారు. తద్వారా అందరికి కావలసిన ఏర్పాట్లు చేయడం ద్వారా ఉత్సవ ప్రత్యేక వాతావరణం వారు అనుభూతి చెందేలా చేయగలిగారు.

ఉత్సవం జరిగే ప్రదేశంలో చిన్న జట్టు అయినప్పటికీ అంకితభావం కలిగిన స్వయంసేవకులు అలసటలేకుండా పని చేసారు. కమలేష్ భాయి ఏప్రిల్ 15న లక్నో ఆశ్రమాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. వంటగది, సాధారణ వసతి, సుఖనివాస్‌లు, క్యాంటీన్, పుస్తకవిక్రయశాల, వైద్యశాల, బాలలకేంద్రం మరియు ఇతర ఏర్పాట్లను చూస్తూ ఆశ్రమప్రాంగణమంతా తిరిగారు. ఏర్పాట్లలోని ప్రగతిని చూసి సంతోషించారు. ఇంకా మెరుగు పరచడానికి సూచనలిచ్చారు.

## భండారా కోసం మాస్టర్ గారి రాక

కమలేష్ భాయి హైదరాబాదు నుండి బయల్దేరి ఏప్రిల్ 27 మధ్యాహ్నం లక్నోలో ఉత్సవాలు నిర్వహించుటకోసం వచ్చారు. ఆయనను హృదయపూర్వకంగా స్వాగతించారు. ఆయన 27న సాయంత్రం సత్సంగం మరియు 28న రెండు సత్సంగాలు నిర్వహించారు. 28వ తేది ఉదయం ఆయన మూడు గంటలకుపైగా క్యాంటీన్ టోకెన్లను అమ్మడం చూసి అభ్యాసులు ఆనందంతో ఆశ్చర్యపోయారు, వారి నుండి టోకెన్లను తీసుకోవడానికి ప్రతిఒక్కరూ వరుసలో నిలబడ్డారు. ఆ రోజు ఆయన ఐదు వివాహాలు జరిపారు.




**ఉత్సవ వేదిక**

అభ్యాసుల సంఖ్య పెద్దగా ఉన్నందున విశాలమైన ప్రదేశంలో ఏర్పాట్లు చేసారు. ఒక చివర అభ్యాసుల నమోదు, పడకలు, టెంట్లతో పాటు ప్రధాన వంటగది మరియు భోజనశాల ఉన్నాయి. ధ్యానమందిరానికి వెళ్ళేదారిలో త్రాగునీటి ఏర్పాట్లు, పుస్తకవిక్రయశాల, **విరాళాలు**, బ్యాంక్, అనేక రకాల ఫలహారాలున్న క్యాంటీన్‌లున్నాయి. ప్రక్కన బాలల కేంద్రం కూడా అదే దారిలో ఉండడంతో అభ్యాసులు తమ పిల్లలను అక్కడ వదిలి వెళ్ళడం సుళువయింది. టెంట్లున్న ప్రాంతం నుండి ధ్యానమందిరపు గేటు వరకు అభ్యాసులను చేర్చడానికి ప్రయాణసౌకర్యాలు ఏర్పాటు చేసారు. సుఖనివాసాలు చిన్న క్యాంటీన్‌తో సహా ధ్యానమందిరానికి ఒకవైపు, మాస్టర్ గారి కాటేజి మరోవైపు ఉన్నాయి.

పుస్తకవిక్రయశాల విశాలంగా ఉండి, ఫోటోలను అమ్మడం కోసం ఎక్కువ స్థలంలో వాటిని ప్రదర్శించారు. ఈసారి కొత్త పద్దతిలో షాపింగ్ మాల్ కు వెళ్ళిన అనుభవాన్ని కలిగించారు. ప్రతీఒక్కరు స్టాల్స్ అన్నీ తిరిగి తమకు కావలసిన పుస్తకాలను, DVDలను, MP3లను తీసుకోని, అన్నిటికీ కలిపి ఒకే బిల్లింగ్ పద్దతి ఏర్పాటు చేసారు, అక్కడున్న పది బిల్లింగ్ కౌంటర్లలో ఎక్కడైనా డబ్బు చెల్లించడం లేదా క్రెడిట్ కార్డును వినియోగించుకునే ఏర్పాటుంది. కనెక్షన్ సమస్యలతో కొన్నిసార్లు ఇబ్బంది ఏర్పడినప్పటికీ, ఈ కొత్త పద్దతి ప్రతీఒక్కరికి కొనుగోలు చేయు అనుభవాన్ని కచ్చితంగా పెంచింది.

**ధ్యానమందిరం**

1,54,000ల చదరపు అడుగుల స్థలాన్ని ఆవరించియున్నవిశాల ధ్యానమందిరం మనస్సుకు హత్తుకునే అంశము. ప్రత్యేకమైన జర్మనీ సాంకేతికనైపుణ్యంతో నిర్మించారు, 130 అడుగుల మేర స్థంభాలు లేకుండా అభ్యాసులందరికి వేదిక మొత్తం కనిపించేలా ఉంది. వేదికపై జరిగే కార్యక్రమాలన్నిటిని LED తెరలమీద ప్రయాస లేకుండా చూడగలిగే ఏర్పాటు చేసారు. నేలమీద కూర్చునేవారికి, స్వంత కుర్చీలను తెచ్చుకునేవారికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు, అవసరమున్నవారికి పెద్ద స్థలంలో కుర్చీలను ఏర్పాటు చేసారు. ఈ నెలలో లక్నోలో వేడి ఎక్కువగా ఉంటుందని పైకప్పును ప్రత్యేకమైన PVC రేకులతో కప్పారు, అవి వేడిని తగ్గించడమే కాకుండా నీటిని ప్రవేశింపనీయవు. మందిరమంతటా సీలింగ్ ఫ్యాన్లను, ఇరుప్రక్కల తేమతో కూడినగాలినిచ్చే ఫ్యాన్లను ఏర్పాటు చేసి ధ్యానం చేసుకోవడానికి సుఖవంతమైన వాతావరణాన్ని కలుగజేసారు.

**స్వయంసేవకులు**

అంకితభావం గల స్వయంసేవకులు లేకుండా ఏ ఉత్సవం జరుగదు. అన్ని వయస్సులలో ఉన్న స్వయంసేవకులు రవాణా, వసతి ఏర్పాట్లు, ధ్యానమందిరం, రక్షణ, వైద్యం మొదలగు పనులన్నిటిలో పాల్గొన్నారు. ఈ భండారాలో నుతన విధంగా వాలంటీర్లు వారివారి పనులకనుగుణంగా భుజకీర్తులను ధరించారు, రక్షణపని వారి పట్టీపై – 'విధేయత', వసతిపనివారి పట్టీపై– 'సేవ', వైద్యశాలవారి పట్టీపై– 'ప్రేమ', ధ్యానమందిరపు వారి పట్టీపై–'నిశ్శబ్దం' అని వ్రాయబడి ఉంది.

**అభ్యాసుల వివరాల నమోదు**

సుమారు 2800 పిల్లలతో సహా 20,000 మంది అభ్యాసులు ఈ భండారాకు హాజరయ్యారు.

**ఉత్సవ వేడుక**

ఏప్రిల్ 29వ తేది ఉదయం 6:30 గం. సత్సంగంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. వేదిక వెనుకతెరపై ఒకప్రక్కన ప్రియతమ బాబూజీగారు ఆసీనులై ఉండగా మరోప్రక్క 'పవిత్ర ప్రేమతో కూడిన ఐక్యత' అనే పదాలు అలంకరించబడి ఉన్నాయి. సత్సంగం పూర్తయిన తర్వాత కొత్త పుస్తకాలను, DVDలను, ఆడియో పుస్తకాలను చాలా







మంది చిన్న పిల్లలతో ఆవిష్కరింపజేశారు.

**మాస్టర్ గారి తొలి ప్రసంగం**

అభ్యాసులు ఆనందించేలా, కమలేష్ భాయి ప్రార్థన, నిర్మలీకరణ మరియు పొందిన స్థితిని నిలుపుకోవడం అనే మూడు అంశాలపై మాట్లాడారు.

సహజమార్గంలో, 'మేమింకనూ కోరికలకు బానిసలము', 'మమ్ము ఆ దశకు చేర్చే ఏకైక స్వామివి, శక్తివి నీవే', అని మనమంటాము. అలా, ఆ ప్రార్థన ' నన్ను' అనే ఏకవచనాన్ని కాకుండా 'మమ్ము' అనే బహువచనాన్ని వాడుతుంది, కాని మనం ప్రార్థనను మన వరకే పరిమితం చేస్తున్నాం. ప్రార్థన నా కోసం మాత్రమే కాదు, వ ునందరికోసం.

- నిర్మలీకరణలో – సంక్లిష్టతలు మన నుండి బయటకు పోతున్నాయనుకుంటూ మనం కూర్చుంటే, తదుపరి మిగిలేది సరళత; మాలిన్యాలు బయటకు పోతున్నాయనుకుంటూ కూర్చుంటే, మిగిలేది పరిశుద్ధత.
- స్థితి గురించి – ఒక తల్లి బిడ్డను తన గర్భంలో తొమ్మిది నెలలు మోసి, భౌతిక ప్రపంచంలోకి తెచ్చినట్లు, మాస్టర్ అభ్యాసీని తమ మనస్సులో ఏడు నెలలు మోసి, దివ్య లోకపు ఆధ్యాత్మిక సావ ్రాజ్యంలో ప్రవేశపెట్టడంవలన మనం అంతిమంగా లయమవుతాము. అభ్యాసులు తమ అంతరంగంలో మాస్టరుతో శాశ్వత బంధాన్ని కలిగివుండడం అత్యవసరం కాబట్టి ఆ బంధాన్ని సర్వదా నిలుపుకోవాలని ఆయన అభ్యాసులను కోరారు. ఉదయం 11.00 గంటల సత్సంగం తర్వాత శ్రీ రామచంద్రుని సంపూర్ణ రచనలు సంపుటి – 5 ప్రత్యేక ప్రచురణ విడుదలవ ుతుందని ప్రకటించారు ఈ ప్రచురణలో

1940 నుండి 1970 వరకు బాబూజీ మహరాజ్‌గారి ప్రచురించబడని వ్యాసాలు, ఉత్తరాలలోని ముఖ్యాంశాలు, సాధారణ సంభాషణలోని ఆణిముత్యాలున్నాయి.

' ప్రేమ' , ' అభ్యాసులు సాధనను వదిలిపేయడానికి కారణవ ులు' అనే అంశముల పై మాస్టర్ సాయంత్రము 5.30 మరల వ ాట్లాడుతూ, మార్పును స్వాగంతిచవలసిన అవసరము ఉందని చెప్పారు.

- "ప్రేమ ఎంత పవిత్రమైనదంటే, దాని గురించి మాట్లాడడం కూడా నిషేధింపబడింది. ప్రేమలో ప్రేమికుడు, ప్రేమ మరియు ప్రేమింపబడేవాడు మాత్రమే ఉంటారు" అని ఆయన అన్నారు.
- "మనకున్న సంస్కారములతో పాటుగా మన అభివృద్ధికి, వ ార్పుకు అవరోధమైన అహంకారమనే పెద్ద బరువును కూడా వె ాస్తున్నా" మని ఆయన వివరించారు. మనము మార్పు చెండడానికి ఎంత విముఖతతో ఉంటామంటే, మాస్టర్‌గారు వ ుందుకుతీసుకొని వెళదామనుకొన్నా, మనము ఎక్కడ ఉన్నామో అక్కడే ఉండడానికి ఇష్టపడతాము.





- ఆయన మార్పును గురుంచి మాట్లాడుతూ, "అభివృద్ధి చెందాలంటే మనం మార్పుచెంది మార్పును ఆహ్వానించాలి. మన సానుకూలత ఎంత వరకు ఉందో అంతవరకే మాస్టర్‌గారు వ ారార్పును తీసుకురావడానికి పని మొదలుపెడతారు. మార్పును స్వీకరించే మార్గము సామాన్యులకు కాదు, ఇది అసామాన్యులకు. ఎందుకంటే మార్పును అంగీకరించడం అంత సులభం కాదు.

**ఏప్రిల్ 30th 2015**

పక్షుల సమూహము ఒక ప్రక్క, మరొక ప్రక్క బాబూజీ కూర్చొనిఉన్న చిత్రపటముతో అందమైన వేదిక వెనుకభాగము, ' సామరస్యత తో పవిత్ర ప్రేమ' (Harmony with Sacred Love) అనే వాక్యములతో అందముగా అలంకరింపబడింది.

ఉదయం 6.30 గంటల తరువాత సో॥ గురుప్రీత్ రెండు భక్తిరస పాటలను పాడగా అందరూ ఆ పాటలలో లీనమయ్యారు. ధ్యాన వ ందిరములో బాబూజీ గారి జీవితమును ఆధారంగా చేసి నిర్మించిన వీడియో ' బాబూజీ గారి జీవితము' (Life of Babuji ) నుండి మొదటి, రెండవ భాగములు ప్రదర్శింపబడినవి. ఉదయం 11.00 లకు సత్సంగమైన తరువాత సో॥ పి.ఆర్.కృష్ణగారిని ప్రసంగించవలసినదిగా మరియు ' విష్పర్స్ ఫ్రం ది బ్రైటర్ వరల్డ్' (Whispers form The Brighter Word ) ప్రత్యేక ప్రచురణను విడుదల చెయ్యవలసినగా ఆహ్వానించారు. ఈ ప్రత్యేక ప్రచురణ, లాలాజీ , బాబూజీ, చారీజీ గారి తల్లిగారు జానకి, చారీజీ భార్య సులోచన మరియు చారీజీ సోదరులు కోదండరామన్‌గార్ల దగ్గరనుండి వచ్చిన సందేశాలను కలిగిఉంటుంది. సో॥ కృష్ణ మాట్లాడుతూ, మనల్ని ఆధ్యాత్మిక మార్గములో నడిపించడానికి, మన గురుపరంపర అంతా కలసి సో॥ కమలేష్ పటేల్‌గారిని ఎన్నుకొన్నందుకు ఒకింత గర్వమును మరియు ఆనందమును వ్యక్తం చేసారు. "మాస్టర్ మనకు సేవ చేయడానికి లేరని, వారు తమని ఎవరు ఎన్నిక చేసారో, ఎవరికి వ ాట ఇచ్చారో, ఆ గురుపరంపరకు సేవ చేయడానికి ఉన్నా"రని మనం గుర్తుపెట్టుకోవాలని పేర్కొన్నారు.

చారీజీగారి గురించి ఆయన మాట్లాడుతూ, మిషన్‌కు సేవ చేయడానికి ఏదైనా పని చేస్తున్నప్పుడు ఎలాంటి అవాంతరములను ఎదుర్కొనవలసివచ్చినప్పటికీ , తన తండ్రిగారు అలసట చెందకుండా ఆ పనిని ఎలా పూర్తి చేసేవారో తెలియజేసారు.

వీలైనన్ని అందమైన ఎక్కువ ఛాయాచిత్రములతో "విష్పర్స్ ఫ్రం ది బ్రైటర్ వరల్డ్" సందేశములను, ఒక ప్రత్యేక పుస్తకంగా సంకలనం చేసి, ఒక అందమైన ప్రత్యేక ప్రచురణగా విడుదల చేయాలని చారీజీ కోరుకొనేవారని అన్నారు. పుస్తకము తయారవుతున్నప్పుడు చారీజీ తాను గ్రహించిన క్రొత్త సందేశములను ఆనందముగా పొందుపరుస్తూ, పుస్తకపు మొదటి బౌండ్ ప్రచురణ విడుదలయ్యే సమయంలో చాలా ఆనందంగా ఉన్నారని సో॥కృష్ణ పేర్కొన్నారు.

ఈ ప్రసంగము అయిన తరువాత , ఈ పెద్ద సహజ మార్గ కుటుంబమునకు చెందిన పిల్లలతో వివిధ ప్రచురణలు ఆవిష్కరించబడ్డాయి.

సాయంత్రము 5.30 గంటలకు, సోదరి రంజనా మెహతా గాఢంగా నిమగ్నమయ్యేటట్లు ఆలపించిన భజనలతో ఆ వాతావరణమునకు ఒక ప్రత్యేకత సంతరించుకొంది. తరువాత కమలేష్ మాస్టర్‌గారు ప్రసంగించారు. ఇతరులను విమర్శించకుండా ఉండే అత్యావశ్యకమైన అంశమును అందరము పాటిస్తూ, మనందరము ఒక కుటుంబ సభ్యులమని గుర్తించి, మాస్టర్‌తో శాశ్వత సంబంధము ఏర్పరచుకోవలసిఉందని అన్నారు.

- అభ్యాసులందరు ఇతరులను విమర్శించే విధానంవలన తాను కలతచెందానని కమలేష్ మాస్టర్ అన్నారు. మనందరము ఒక కుటుంబమని, కుటుంబ సమస్యలను ఒకరితోఒకరు వ ాట్లాడుకొని ఎలా పరిష్కరించుకొంటామో అలాగే అన్ని సవ ుస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. చారీజీ మహాసమాధి తరువాత వచ్చిన మార్పుల పట్ల తాను చాలా విమర్శలను విన్నానని, ప్రతీ పని, గురుపరంపర నుండి స్వీకరించిన ఆదేశవ ులకు అనుగుణంగా నిర్వహించబడుతున్నదని ధైర్యముగా వ్యాఖ్యానించారు.
- మనమొక కుటుంబం కాబట్టి ఏ కుటుంబంలోనయినా అందరూ చేసినట్లు మనము ఒకరితో మరొకరు మాట్లాడుకుని పరిష్కారాన్ని సాధించగలగాలి. ప్రియతమ చారీజీ మహాసమాధి





అయినప్పటి నుండి జరిగిన మార్పులపై వచ్చిన విమర్శల గురించి మాట్లాడుతూ, ప్రతీ పని గురుపరంపర యొక్క ఆదేశానుసారమే జరుగుతున్నదని అందరికీ తెలిసేలా చెప్పారు.

- సంకల్పశక్తి గురించి మాట్లాడుతూ, మనకు కావలసింది దృఢమైన కోరిక(సంకల్పం), శక్తిని ఆయన కలుగజేస్తారు. సాధించే ఈ దృఢమైన కోరికను మనమే కలిగించుకోవాలి.
- మాస్టరులా తయారవ్వాలని మనం దృఢంగా కోరుకోవాలి. "నన్ను మీలా తయారుచేయండి" అని ఊరికే అనుకోవడం మూర్ఖత్వం. ప్రతీ అడుగులో మనం మారవలసిన అవసరం గురించి, తొలగించుకోవలసిన బలహీనత గురించి మరియు సాధనా పద్ధతిలో మాస్టరుతో శాశ్వత సంబంధాన్ని నెలకొల్పడం గురించి ఆలోచించాలి.
- మాస్టరుగారి దర్శనంపట్ల గల పిచ్చి గురించి మాట్లాడుతూ, తనను చూడడానికి ఎంతోమంది వస్తారు కాని తననెవ్వరూ చూడరని బాబూజీ చెప్పినట్లుగా చెప్పారు. ఇది చూసే విషయం కాదు, అంతరంగంలో అనుభూతి చెందేది.

**మే 1 వతేది 2015**

భండారా చివరి రోజు 'పవిత్ర ప్రేమతో అనామకత్వం' అనే నేపథ్యాన్నిచ్చారు.

చివరి సత్సంగం తర్వాత భండారాలో పొందిన స్థితిని మనమే గుర్తించడం గురించి కమలేష్ భాయి మాట్లాడారు. భండారాకు వచ్చేముందు మనమే తయారుగా ఉండాల్సిన ప్రాముఖ్యత గురించి, మన కోరికలను అధిగమించే అవసరం గురించి, ధ్యానానికి నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించాలని చెబుతూ, తదుపరి భండారా జరిగే తిరువళ్ళూరులో పెద్ద సంఖ్యలో అభ్యాసులను చూస్తానని ఆశిస్తున్నట్లు చెప్పారు.



వాలంటీర్లందరికి, ఉత్సవ కార్యనిర్వాహణ వర్గానికి, లక్నో అభ్యాసులకు, ఆశ్రమ మేనేజరుకు మరియు ఈ భండారా జరుగుటకు కలిసి పని చేసినవారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రియతమ చారీజీ గారి 88 వ జయంతి ఉత్సవానికి తిరువళ్ళూరులో పెద్దసంఖ్యలో అభ్యాసులను చూడడం తమకిష్టమైన కోరికగా చెప్పారు.




ముగింపు సత్సంగం తర్వాత గౌరవనీయులైన కమలేష్ భాయి కాటేజీలో ఉత్సవ కమిటీ సభ్యులను కలిసి వారి తోడ్పాటుకు కృతజ్ఞతలు తెలిపి, వారితో ఫలహారం చేసారు. దీని తర్వాత ఉదయం 10.00 గంటలకు సహజమార్గ స్పిరిచ్యువాలిటి ఫౌండేషన్ యొక్క బోర్డు ట్రస్టీలతో సమావేశం నిర్వహించారు. సుమారు 11.00 గంటలకు వర్కింగ్ కమిటీతో సమావేశం నిర్వహించి, వారితో భోజనం చేసారు.

ఉత్సవానికి హాజరయినట్లు తెలిపే గోల్డెన్ బుక్‌లో సంతకం చేయవలసిందిగా అభ్యాసులందరిని కోరారు. సుమారు పది జట్ల యువ స్వయంసేవకులు వసతిగృహాల వెంట తిరుగుతూ అందరికీ సౌలభ్యం కలిగించారు. ప్రార్థన మరియు ఆలోచనలపై కమలేష్ భాయి ఈ మధ్యనే చేసిన సూచనలను విజిటింగ్ కార్డు సైజులో ముద్రించి, బాబూజీమహరాజ్‌చే వ్రాయబడిన, 'వ్యక్తిత్వపు సమస్య' అను శీర్షిక గల వ్యాసం గల కరపత్రాన్ని అభ్యాసులకు పంచారు.

**పిల్లల మరియు యువత కార్యక్రమములు**

వివిధ వయస్సుగల పిల్లలకు , ఆయా వయస్సు గ్రూపులతో ఒక





ఉత్సాహపూరితమైన పిల్లల సెంటర్ ఏర్పాటుచేయబడింది. సత్సంగవ ఖులకు హాజరవ్వడానికి తల్లిదండ్రులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా, ఈ పిల్లల కేంద్రం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు తెరచిఉంటుంది. సుమారు 2800 మంది పిల్లలు పేర్లు నమోదుచేసుకొనగా, వారిని 3 గ్రూపులుగా విభజించారు. అన్ని కార్యక్రమములు 'సరళత' అనే అంశమును ఆధారంగా చేసుకొని రూపొందించబడ్డాయి. ప్రపంచం నలుమూలలనుండి వచ్చిన ఉత్సాహభరితమైన పిల్లలతో ఆ ప్రాంతమంతా హృదయం ఆకారంలో ఉండే కటౌట్‌లతో శృంగారభరితంగా అలంకరించబడినది. పిల్లలందిరికీ వినోదంపంచేలా, వారిలో విలువలు పెంచేలా చాలా కార్యక్రమములు నిర్వహించబడినవి. భండారా సమయములో మిషన్ ప్రచురణలను విడుదల చేయడానికి లక్కీ డ్రా ల ద్వారా పిల్లలను ఎన్నుకొనే కార్యక్రమములో పాల్గొనే అవకాశము పిల్లలందరికీ దక్కడం విశేషము. కమలేష్ మాస్టర్‌గారి సమక్షంలో మిషన్ ప్రచురణలను విడుదల చేయడానికి ఎన్నికకాబడిన పిల్లలు, ఉద్విగ్నమైన ఆనందవ ఖను పొందారు. ' భవనం పైభాగములో ఉధ్యానవము' (terrace garden) కార్యక్రమము ప్రతిరోజు పిల్లలు మట్టిని సిద్ధపరచి, పె ఖక్కలను నాటడంతో మొదలై, పిల్లలు చెట్లతో సంభాషించడానికి ఎక్కువ సమయం వెచ్చించే ఆట (speaking tree) మొదలైన అటలతో కొనసాగుతూ ఉంటుంది. కార్యక్రమములు ప్రారంభమవ డానికి ముందు పిల్లలందరు విశ్రాంతి ప్రక్రియ (Relaxation Technique) ను చేసేవారు. దశా దేశములలో 9వ నియమమును గుర్తుపెట్టుకొనే కార్యక్రమము కూడా నిర్వహించబడింది. పిల్లలకు బాబూజీగారి జీవితముతో సరియైన పరిచయము, అవగాహన కలిగించాలనే ఉద్దేశ్యముతో బాబూజీగారి బాల్యంలో జరిగిన ముఖ్యపై ౬న సంఘటనలను విశేషంగా చూపిస్తూ తయారుచేసిన ఒక చిన్న ప్రెజెంటేషన్‌ను ఏప్రిల్ 30వ తారీఖున ప్రదర్శించారు. దీని తరువాత 'బాబూజీ గారి జీవితము' (Life of Babuji) వీడియో ప్రదర్శన జరిగినది. అలాగే లక్నో నగరంపై కూడా ఒక చిన్న ప్రెజెంటేషన్‌ను ప్రదర్శించడం జరిగింది. ఏప్రిల్ 29, 30 తారీఖులలో మధ్యాహ్న సవ ౬యములలో పిల్లలకు వినోదం పంచడానికి తోలుబొమ్మలాటలాడించేవ ారిని మరియు గారడీ విధ్య ప్రదర్శించు వారిని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ పర్యటక మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసి, తనవంతు సేవ లనందించింది. కాన్పూర్, విజయవాడ, లక్నో మరియు చెన్నై కేంద్రాలకు చెందిన పిల్లలతో పాటలు పాడించడం, నృత్య ప్రదర్శన వ ంటి సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించబడ్డాయి.

13 నుండి 17 సంవత్సరముల మధ్య వయస్సుగల పిల్లల సమూహాము 'నాసా పరిరక్షణ' ఆట (NASA survival game) లో





పాల్గొని బాగా **ఆనందించారు.** వీరికి 'ఎప్పుడూ కలిసిఉండుట', 'మాస్టర్‌గారిపై విశ్వాసము' మరియు 'ఆయన మిషన్‌ను విస్తరింపజేయుట' (Spreading His Mission) అనే అంశములను ఆధారముగా చేసుకొని కొన్ని కార్యక్రమములు రూపొందించబడినవి. వక్తలు తమ వ్యక్తిగత అనుభవాలను మరియు మాస్టర్‌గారితో వారి అనుభవాలను పంచుకొన్నారు.

మాస్టర్‌గారు సమర్పించిన ఐస్‌క్రీమ్ (Ice Cream) విందుతో పిల్లల మరియు యువత కార్యక్రమములు ముగించబడినవి.



## కొత్త ప్రచురణల విడుదల

## పుస్తకాలు










రామచంద్రుని సంపూర్ణ రచనలు
సంపుటి 1 (తమిళము)

రామచంద్రుని సంపూర్ణ రచనలు
సంపుటి 4 (హిందీ)

ది స్టోరీ ఆఫ్ డివైన్ రివెల్యూషన్
(ఇంగ్లీష్)




రామచంద్రుని సంపూర్ణ రచనలు
సంపుటి 5

(ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మరాఠీ, తమిళం, తెలుగు)

### MP3 ఆడియో పుస్తకములు




విష్పర్స్ ఫ్రం ద బ్రైటర్ వరల్డ్
హిందీ




ఋతవాణి
ఇంగ్లీష్




దశ నియమములపై వ్యాఖ్యానము
& రాజయోగ ప్రభావము
తెలుగు




దశ నియమములపై వ్యాఖ్యానము
& రాజయోగ ప్రభావము
ఉర్దూ

## క్రొత్త ప్రచురణల విడుదల

continued...




### MP3 ఆడియో

రంగోన్ కె రంగ్, మాలిక్ కె సంగ్
హిందీ

### ఇంగ్లీష్ DVDs

50 సంవత్సరముల తేజస్సు (50 Years of Splendour)

పరిశుభ్రత మరియు స్వచ్ఛత (Cleanliness and Purity)

ప్రపంచమే ప్రేమ ( The Universe is Love )

అనుభవము మరియు స్థితి ( Experience and Condition )

కాలంతో ఎదుగు ( Evolve With Time )

చదువు & ఆనందించు (Read & Enjoy)

భవిష్యత్ విత్తనము ( A Seed for Future )































### హిందీ DVDs

సాధన మే డూబియె

సహజ్ మార్గ్ కొ దిల్ సె అప్నాయియె

టెన్ మ్యాక్సిమ్స్ – రిషి రన్జన్

To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2015 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.